క్లుప్తంగా

మంత్రిని కలిసిన ఎస్పీ



మంత్రి ఉత్తమ్‌కు మొక్క అందిస్తున్న ఎస్పీ నర్సింహ

హుజూర్‌నగర్ : పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ నర్సింహ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మంత్రికి మొక్కను అందజేశారు. ఆయన వెంట కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐ చరమంద రాజు తదితరులు ఉన్నారు.

చీరల పంపిణీ



చీరల పంపిణీలో పాల్గొన్న చైర్మన్, సభ్యులు

చిలుకూరు : మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో ఆదివారం మౌలానా మైబుబీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ మధున బేగం తమ పిల్లల జన్మదినం సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ట్రస్ట్ ద్వారా సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెమిడాల జయసుధ, గ్రామపెద్దలు నంద్యాల వీరారెడ్డి, అంబటి మోహన్‌రావు, కాంపాంటి వెంకటయ్య, నంద్యాల రామిరెడ్డి, రెమిడాల రాజు, దావుద్ అలీ, మద్ది రాంరెడ్డి, ఊద్దండు నారాయణ, రామిశెట్టి కోటయ్య, విలాసకవి నిర్మల, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కులగణన సర్వే నిర్ణయం హర్షణీయం

మునగాల : దేశ వ్యాప్తంగా కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ జనాభాలో అత్యధికంగా ఉన్న ఓబీసీలను గుర్తించి కులగణన చేస్తామని ప్రకటించడం ఉద్యమనాయకుల విజయమన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య జాతీయస్థాయిలో ఉద్యమించి ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయారని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టబద్ధత కల్పించాలని ఆయన కోరారు.

పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటు కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గం

గరిడేపల్లి : మండల పరిధిలోని పోనుగోడు గ్రామంలో బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అనంతు కర్ణాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నెలపట్ల అశోక్‌గౌడ్, కోశాధికారి పోలంపల్లి మహాఆంజనేయులుగౌడ్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. బానిస బతుకులు వద్దని బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని 12మంది సైన్యాన్ని పన్నెండు వేల మంది సైన్యంగా ఏర్పర్చి మొఘలాయి పెత్తనాన్ని ధిక్కరించి ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన ఘనుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. కార్యక్రమంలో బత్తిని రాంబాబుగౌడ్, చామకూరి అంజిగౌడ్, వీరమళ్ల సాయిగౌడ్, మండవ రవి, బండి విజయ్‌గౌడ్, రాయికింది గురునాథం, శోభన్, శ్రీనివాస్, వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల కరపత్రం విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న ఏఎస్ఐ, నిర్వాహకులు

చిలుకూరు : మండలంలోని రామాపురంలో శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి 20వ తిరుకల్యాణ మహోత్సవం సందర్భంగా ఈ నెల 10,11తేదీల్లో రాష్ట్ర స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం దేవాలయం ఆవరణలో గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఏఎస్ఐ వెంకటేశ్వర్లు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు కబడ్డీ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కబడ్డీ నిర్వాహకులు, గ్రామపెద్దలు ఇనుగుర్తి వెంకటరమణచారి, పాయిలీ కోటేశ్వరరావు, రాయాభారపు వెంకటేశ్వర్లు, వేమూరి నాగేశ్వరరావు, నిగిడాల వీరయ్య, నలబోతు సత్యనారాయణ, తిపిరిశెట్టి శ్రీను, మీసాల గంగా లింగయ్య, నరసింహారావు, కృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా క్రీడా మైదానాలు

- ప్రాంగణాల్లో కానరాని వసతులు
- క్రీడల పట్ల ఆసక్తి కనబర్చని క్రీడాకారులు, యువత
- నిర్వహణ పట్టించుకోక పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్న మైదానాలు





అర్లెగూడెంలో నిరుపయోగంగా ఉన్న క్రీడా మైదానం

చిలుకూరు : గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. ఇందు కోసం రూ.లక్షలు వెచ్చించారు. వాటిని ఏర్పాటు చేసినప్పటి నుంచి నిర్వహణ పట్టించుకోకపోవడం, కొన్ని మైదానాలు ఆటలకు అనువుగా లేకపోవడంతో లక్ష్యం నెరవేరడంలేదు. అనేక పంచాయతీల్లో క్రీడా ప్రాంగణాల సౌకర్యాల కల్పనలో అధికారులు పట్టించకోకపోవడంతో అవి అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. అసంపూర్తి నిర్మాణాలు, కానరాని సౌకర్యాలతో అనవాళ్లు కోల్పోతున్నాయి. క్రీడా స్థలాలకు కేటాయించిన స్థలాలు పెంట దిబ్బలతో నిండిపోతున్నాయి. పాఠశాలలో ఏర్పాటు చేసిన స్థలాలు నిరుపయోగంగా ఉన్నాయి. మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవడంలో అధికారులు విఫలమయ్యారు.

మండలంలోని 17గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. పలు గ్రామాల్లో ప్రభుత్వ స్థలాల్లో పూర్తి చేసిన నిర్మాణాలు సైతం అనుకూలంగా లేక క్రీడాకారులు వినియోగించుకునే పరిస్థితులు లేకుండాపోయాయి.

అసంపూర్తి నిర్మాణాలు, అరకొర వసతులు..

ప్రాంగణాల్లో క్రీడాకారులు ఆటలు ఆడుకునేందుకు అనువుగా ఉండే విధంగా ప్రభుత్వం పలు వసతులతో కూడిన నిర్మాణాలు చేపట్టేలా ఆదేశాలు ఇచ్చింది, అందులో భాగంగానే క్రీడా ప్రాంగణాల్లో స్వాగత బోర్డు, వాలీబాల్ కోర్టు, కబడ్డీ కోర్టు, ఖోఖో, లాంగ్ జంప్‌తో పాటు పలు ఆటలు ఆడుకునేందుకు అనూకూలంగా అన్ని రకాల వసతులు కల్పించాల్సి ఉంది. దీంతో పాటు, వాకింగ్ ట్రాక్, వ్యాయామం చేసుకునేందుకు కూడా సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. కాని క్షేత్రస్థాయిలో ఇవి అనుకున్న మేర కానరావడం లేదు. ఆరంభంలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో పాలకుల ఆర్భాటం కనిపించినా అనంతరం అధికార యంత్రాంగం అటువైపు కన్నెత్తి చూడడం మరిచారు. దీంతో చాలా చోట్ల అసంపూర్తి నిర్మాణాలే దర్శన మిస్తున్నాయి. మరికొన్ని చోట్ల అరకొర వసతులు కారణంగా నిరుపయోగంగా మారాయి. పిచ్చి మొక్కలు పెరిగి వనాలను తలపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి, క్రీడా ప్రాంగాణాలను వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల క్రీడాకారులు కోరుతున్నారు.

మైదానాల్లో సౌకర్యాలు కల్పించాలి



ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలలో క్రీడా వస్తువులు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలి. అప్పుడే క్రీడా ప్రాంగణాలలో ఆటలు ఆడుకునేందుకు వీలుగా ఉంటుంది. యువత, విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తారు. సౌకర్యాలు కల్పించి వినియోగంలోకి తెచ్చేలా అధికారుల చర్యలు చేపట్టాలి.

– మల్లెపంగు శోభన్‌బాబు, పీఈటీ, చిలుకూరు

వినియోగంలోకి వచ్చేలా చర్యలు



గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరిస్తాం. యువత, విద్యార్థులు క్రీడలు ఆడుకునేందుకు ప్రాంగణాలు సిద్ధం చేస్తాం.

– గిరిబాబు, ఎంపీడీఓ, చిలుకూరు

జీవితాంతం ప్రజల కోసం పనిచేస్తా

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ : తన జీవితాంతం ప్రజల కోసం అంకితభావంతో నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తానని, ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడతానని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళ జీవితాలలో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని, మహిళలను సుసంపన్నం చేయడంతో పాటు వడ్డీలేని రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, విద్యార్థి, యువతకు ఉపాధి కల్పన కోసం ఐటీఐ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు, రూ.12కోట్లతో జూనియర్, డిగ్రీ కళాశాల కొత్త భవనాల నిర్మాణం చేపట్టామన్నారు. అంతేకాకుండా వందల కోట్లతో మూరుమూల గ్రామాలకు సైతం రహదారులు నిర్మాణాలు, పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, చేయడంతో పాటు యావత్ భారతదేశంలోనే అర్హులైన లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో తాను మంత్రిగా విధులు నిర్వర్తించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, ఇది ఒక చరిత్రాత్మకమైన విషయమన్నారు. హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకు వేల కోట్ల వ్యయంతో ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తున్నామని, రైతులను ఒప్పించి త్వరితగతిన భూసేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 231మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్లు నాగార్జునరెడ్డి, బండ కవిత, కమలాకర్, హుజూర్‌నగర్ ఏఎంసీ చైర్మన్ రాధికాఅరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లావణ్య, డీసీఎంఎస్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పశ్య కన్నమ్మ సేవలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న చాడ వెంకటరెడ్డి తదితరులు

హుజూర్‌నగర్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు పశ్య కన్నమ్మ సేవలు మరువలేనివని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. కన్నమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం పట్టణంలో నిర్వహించిన సంతాపసభలో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నా జీవితంలో తెలంగాణ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే కమ్యూనిస్టు కుటుంబం అనగానే గుర్తోచ్చేది పశ్య రాంరెడ్డి కుటుంబం అన్నారు. ఆయన సతీమణి కన్నమ్మ సీపీఐ సిద్ధాంతానికి అనుగుణంగా జీవితాంతం ప్రజల, మహిళల పక్షాన పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, ప్రియదర్శిని విద్యా సంస్థల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య, సీపీఐ నాయకులు వెంకటేశర్లు, సూర్యనారాయణ, రాములు, రమేష్ తదితరులు ఉన్నారు.

దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



మునగాల : మే డే వేడుకల్లో పాల్గొన్న సీపీఎం నాయకులు

మఠంపల్లి : కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం జరిగే విధంగా నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 20న అన్ని కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్‌రన్‌మియా అన్నారు. ఆదివారం మండలంలోని గుండ్లపల్లిలో నిర్వహించిన మే డే ఉత్సవాలలో ఆ సంఘం కార్మికుడు గురువారెడ్డి ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సయ్యద్‌రన్‌మియా మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం అనుబంధ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు భూక్యాసైదా, నాయకులు, కార్మికులు నరసింహారెడ్డి, బిచ్చాలు, దేవదానం, హమీద్, సువార్త, గురువయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మే డే వేడుకలు

మునగాల: మండలంలోని జగన్నాధపురంలో ఆదివారం మే డే వేడుకలను సీపీఎం, సీఐటీయూ



మఠంపల్లి : మే డే ఉత్సవాలలో మాట్లాడుతున్న సయ్యద్ రన్‌మియా

ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అమరవీరుల స్థూపాల వద్ద సీనియర్ పార్టీ గ్రామ శాఖ సభ్యుడు వెంపటి పరుశరాములు జెండా ఆవిష్కరణ చేశారు. సీఐటీయూ దిమ్మెల వద్ద ఆ సంఘం నాయకుడు షేక్ నబీసాహెబ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు షేక్ సైదా మాట్లాడారు. అమెరికాలోని చికాగో నగరంలో 8గంటల పనిదినంతో మొదలైన కార్మికుల పోరాటం ప్రపంచం మొత్తానికి పాకి 1886లో ఎంతో మంది కార్మికుల త్యాగ ఫలితంగా విజయం సాధించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నల్లచట్టాలను తక్షణమే రద్దు చేయాలని, ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని పోరాడి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు వీరబోయిన వెంకన్న, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ ఖాజాబీ, సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి భూతం వెంకన్న, దైద సైదులు, డీవైఎఫ్ఐ మండల నాయకులు షేక్ ఖాదర్, గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి గుర్వయ్య, వి.స్టాలిన్, పార్టీ సభ్యులు సీమ శ్రీనివాసరావు, సీమ మల్లయ్య, వెంపటి లక్ష్మయ్య, వెంకన్న, మైసమ్మ, ప్రమీల, నిర్మల, సురేష్, సునీల్ పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మునగాల : మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో 2025-26విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి సోమవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ ఆదివారం తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులకు సంబంధించి ప్రతి గ్రూపులో 40సీట్ల చొప్పున అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణుడైన ప్రతి విద్యార్థి ఎటువంటి ఫీజు లేకండానే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 5నుంచి 20వతేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన విద్యార్థుల జాబితా మే 26న పాఠశాల నోటీసు బోర్డుపై ప్రదర్శించనున్నట్లు తెలిపారు. పీఎంశ్రీవై పథకం ద్వారా ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల కన్న మెరుగైన ఏటీయల్ ల్యాబ్స్, లైబ్రరీ సౌకర్యాలతో పాటు బాలికలకు ఉచిత వసతి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గరిడేపల్లి : మండల పరిధిలోని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జంపాల ప్రసన్నకుమారి ఆదివారం తెలిపారు. మోడల్‌స్కూల్‌లో ఎంపీసీ, బీపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులకు 40చొప్పున మొత్తం 160 సీట్లు ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవడానికి ఎటువంటి ఫీజు లేదని ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 5నుండి 20వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రవాణా రంగ సమస్యలు పరిష్కరించాలని వినతి

కోదాడ : రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సింగిల్ పర్మిట్ విధానంపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని, దీంతో రవాణా రంగంలో ఉన్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోదాడకు చెందిన రాష్ట్ర లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రామినేని శ్రీను మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. ఆదివారం పట్టణానికి వచ్చిన వారిని ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని, ఆ హామీని నేరవేర్చాలని కోరారు. పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని మంత్రులు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

వాలీబాల్, కబడ్డీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ : వేసవి వాలీబాల్, కబడ్డీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని శాంతిరెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులు ఆదివారం కోరారు. పట్టణంలో ఈ నెల 7నుంచి జూన్ 4వరకు వీపీఎం పాఠశాలలో నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

అన్నదాన సత్రం అభివృద్ధికి సహకరించాలి

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి క్షేత్రంలో గల గౌడ అన్నదాన సత్రం అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని అన్నదానం కమిటీ గౌరవాధ్యక్షుడు, మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లుగౌడ్, అధ్యక్షుడు దొంతగాని రాములుగౌడ్ కోరారు. ఆదివారం స్థానికంగా సత్రంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 11,12తేదీల్లో జరిగే శ్రీలక్ష్మీనరసింహస్వామి తిరు కల్యాణ వేడుకలకు వచ్చేరెండు తెలుగు ప్రాంతాల గౌడ కుల బంధువులకు సత్రంలో భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. సమావేశంలో గురువయ్యగౌడ్, వెంకటరత్నంగౌడ్, సోములుగౌడ్, గురు లింగస్వామిగౌడ్, చంద్రయ్యగౌడ్, ధర్మయ్యగౌడ్, వెంకటేశ్వరరావుగౌడ్ పాల్గొన్నారు.

బీజేపీతోనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య

మఠంపల్లి : బీజేపీతోనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు, మండల ప్రబారి బొలిశెట్టి కృష్ణయ్య అన్నారు. ఆదివారం మండలంలోని మట్టపల్లిలో బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటశివ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని రాష్ట్రాలలో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పాటు కావాలన్నారు. సమావేశంలో నాయకులు సాముల నరసింహారెడ్డి, భూక్యా శివాజీనాయక్, తులిసియానాయక్, నాగునాయక్, జనార్ధన్, వీరయ్య, గోపాల్, కొండలు, నాగమణి తదితరులు ఉన్నారు.

క్రికెట్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి

హుజూర్‌నగర్ : రెండు తెలుగు రాష్ట్రాల క్రికెట్ పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ ప్రభుత్వ పాఠశాలలో రెండు తెలుగు రాష్ట్రాల క్రికెట్ పోటీలను సీఐ చరమంద రాజుతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్, దొంతగాని రాజారమేష్‌గౌడ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

గరిడేపల్లి : ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అర్హులైన అందరికీ ఇళ్లు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పోనుగోడు గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు ఇవ్వలేదన్నారు. అంతకు ముందు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, పోనుగోడు మాజీ సర్పంచ్ అనుమాల లింగయ్య స్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బిల్లా కనకయ్య, మండల కార్యవర్గ సభ్యుడు యడ్ల అంజిరెడ్డి, గ్రామ కార్యదర్శి వేశాల ఆంజనేయులు, బోధ వీరారెడ్డి, వేశాల సత్యనారాయణ, అనుమాల విజయ్‌కుమార్, బాల్తు పుల్లమ్మ, భిక్షం, వెంకటప్పయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మహాసభను జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : పెయింటింగ్ వర్కర్స్ మొదటి మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం పట్టణ కన్వీనర్ షేక్ నాగుల్‌మీరా కోరారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో కార్మికులు నాగేంద్రబాబు, రాజేష్, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మామిడికి మద్దతు ధర కల్పించాలి

నడిగూడెం : మామిడికి మద్దతు ధర కల్పించాలని పండ్ల తోటల రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏనుగులు వీరాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని రామాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొద్ది రోజులుగా మామిడి తోటల కోతలు పనులు జరుగుతున్నాయని, సీజన్ ఆరంభంలో మంచి ధర ఉన్నా ప్రస్తుతం టన్ను ధర రైతులకు అనుకూలంగా లేదన్నారు. సంబంధిత దళారులు చెప్పిన ధరలకే గత్యంతరం లేక విక్రయిస్తున్నారని అన్నారు. గత నాలుగేళ్లుగా మామిడి రైతులు పరిస్థితి బాగాలేదన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో మామిడికాయలు రాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి మామిడికి టన్నుకు రూ.లక్ష మద్దతు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

గరిడేపల్లి : నిరంతరం పేదల పక్షాన ఉండి నీతి నిజాయితీతో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భూమికోసం, భుక్తి కోసం పోరాటం చేసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్ అన్నారు. ఆదివారం మండలంలోని పోనుగోడులో అందె నర్సయ్య, సుందరి బసవయ్య 46వ వర్ధంతిని మండవ సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాకూబ్ పాల్గొని మాట్లాడారు. నేటి తరం నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ఒకే దేశం ఒకే ఎన్నిక కోసం తప్ప ప్రజానీకానికి ఎం ఉపయోగం లేదన్నారు. కార్యక్రమంలో నందిపాటి మట్టయ్య, మండవ సైదులు, చామకూరి వెంకటప్పయ్య, రామ్ తిరపతయ్య, బత్తిని రాములు, జానీ, మల్లయ్య, వీరస్వామి, వెంకన్న, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మునగాల : సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు



నేరేడుచర్ల : పెంచికల్‌దిన్నలో..

మునగాల : మండలంలోని ముకుందాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2004లో పదోతరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు ఆదివారం స్థానికంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. ముందుగా తోటి స్నేహితుడు సైదులు మృతిచెందగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో ఆనాటి హెచ్‌ఎం నారాయణరావు, ఉపాధ్యాయులు సీహెచ్ అప్పారావు, కరుణాకర్‌రెడ్డి, అనంతరాములు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, ఫరీద్దున్, నారాయణరెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సింహులగూడెంలో..

మండలంలోని నరసింహులగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1999-2000విద్యా సంవత్సరంలో పదోతరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు ఆదివారం స్థానికంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు శాఖమూడి కృష్ణయ్య, మేకల అంజయ్య, అనురాధ, పూర్వ విద్యార్థులు సొంపంగు వీరగణేష్, షేక్ హుస్సేన్, రామాంజనేయులు, సైదులు నాగరాజు, కవిత ఉన్నారు.

పెంచికల్‌దిన్నలో..

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్న జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2009-2010 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం స్థానికంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు భిక్షమయ్య, కరీం, ఉమాశంకర్, చిన్నయ్య, చంద్రశేఖర్, వెంకట్‌నారాయణ నాయక్, సువర్ణ, కాటయ్య, వెంకట మహేష్, శ్రీనివాస్, శ్రీను, శంకర్‌నాయక్, హసీన్, విజయ్‌కుమార్, చైతన్య, లక్ష్మారెడ్డి, పూర్వ విద్యార్థులు తదితరులున్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలోని వీవీహెచ్‌ఎస్‌లో 1999-2000 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను ఘనంగా సన్మానించి ఒకరికొకరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ భూక్యా క్రిష్ణానాయక్, గంగసాని ఎల్లారెడ్డి, మల్లారెడ్డి, కొండలు, దిలీప్‌కుమార్, దీప్తి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లి : వీవీహెచ్‌ఎస్‌లో..



మునగాల : నర్సింహులగూడెంలో ..